# రా రమ్మంటున్నాయ్... రైల్వే ఉద్యోగాలు!



**దేశవ్యాప్తంగా 62,907 గ్రూప్-డి పోస్టుల్లో చేరే అద్భుత అవకాశాన్ని భారతీయ రైల్వేశాఖ కల్పిస్తోంది. 18 నుంచి 31 సంవత్సరాల మధ్య వయసుండి, పదోతరగతి/ ఐటీఐ/ నేషనల్ అప్రెంటిస్‌షిప్ సర్టిఫికెట్ పొందినవారు ఈ ఉద్యోగాలకు పోటీపడవచ్చు. వీటిలో చేరితే రూ.18,000 నెల వేతనంతోపాటు ఎన్నో సౌకర్యాలు లభిస్తాయి. మొత్తం పోస్టుల్లో 6523 పోస్టులు కేవలం సికింద్రాబాద్ రైల్వే డివిజన్‌లో భర్తీ చేయనున్నారు.**

ఈ నియామక ప్రక్రియలో కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష నిర్వహిస్తారు. అందులో అర్హత మార్కులు సాధించినవారికి శారీరక దార్ఢ్య పరీక్ష ఉంటుంది. రాతపరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా పోస్టులు భర్తీ చేయనున్నారు. 12.03.2018 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు పూర్తి చేసుకోవాలి.



సుధీర్ చక్రవర్తి చాగంటి
Sreedhar's CCE

కంప్యూటర్ ఆధారిత ఆన్‌లైన్ పరీక్షలో 100 ప్రశ్నలను పూర్తి చేయడానికి 90 నిమిషాల సమయాన్ని కేటాయించారు. జనరల్ కేటగిరీ అభ్యర్థులు 40%, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ కేటగిరీ వారు 30% కనీస అర్హత మార్కులు పొందాలి.

అరిథ్‌మెటిక్, మేథమేటిక్స్, జనరల్ ఇంటెలిజెన్స్, రీజనింగ్, జనరల్ సైన్స్, జనరల్ అవేర్‌నెస్, కరెంట్ అఫైర్స్‌ల నుంచి ప్రశ్నలు వస్తాయి. ప్రతి తప్పు సమాధానానికి 1/3 వంతు రుణాత్మక మార్కులున్నాయి.

## అరిథ్‌మెటిక్, మేథమేటిక్స్

వ్యాపార గణితంలోని ప్రశ్నలు రోజువారీ దినచర్యలో భాగంగా మనం చేసే పనికి వర్తించుకుంటూ ఆలోచిస్తే సమాధానాలు తక్కువ సమయంలో పూర్తి చేయవచ్చు. నంబర్ సిస్టమ్స్‌పై అవగాహన పెంచుకుని, ఇంటీజర్లు, భిన్నాలు, డెసిమల్ నంబర్లకు బాడ్‌మాస్, పెడ్‌మాస్ సూత్రాలను అప్లై చేయడం నేర్చుకోవాలి. వర్గాలు, వర్గమూలాలు, ఘనాలు, ఘనమూలాలు చేయడం సాధన చేయాలి. కసాగు, గసాభా, నిష్పత్తి-అనుపాతం, శాతాలు, వ్యాపార భాగస్వామ్యం, లాభనష్టాలు, చక్రవడ్డీ, బారువడ్డీ, కాలం-పని, కాలం-దూరం, వైశాల్యాలు, ఘన పరిమాణాలకు సన్నద్ధమవ్వాలి. తక్కువ సమయంలో షార్ట్‌కట్ ఫార్ములాలను వాడుతూ సమాధానాలు గుర్తించడం సాధన చేయాలి.

క్యాలెండర్, గడియారాలకు సంబంధించిన ప్రశ్నలనూ సాధన చేయాలి. బీజీయ సమాసం, రేఖాగణితం, త్రికోణమితి, సాంఖ్యక శాస్త్రాలకు సంబంధించిన సమాధానాలను గుర్తించాలంటే ఫార్ములాలను ఉపయోగించడం తెలియాలి. వీటి ఫార్ములాలను ఒక పట్టిక రూపంలో తయారు చేసుకుని, ప్రతి రోజూ 10 నిమిషాలు వెచ్చించాలి. రోజూ ఇలా మననం చేసుకోవడం ద్వారా ఎక్కువ ప్రశ్నలకు సమాధానాలను గుర్తించవచ్చు.

## జనరల్ ఇంటెలిజెన్స్, రీజనింగ్

రీజనింగ్‌లో లాజికల్ రీజనింగ్ నుంచి నంబర్ సిరీస్, కోడింగ్-డీకోడింగ్, ఆడ్‌మాన్ అవుట్, సింబల్స్, నొటేషన్స్, వెన్ చిత్రాలు, రక్తసంబంధాలు తదితర అంశాలపై ప్రశ్నలు వస్తాయి. సీటింగ్ అరేంజ్‌మెంట్ నుంచి గ్రూప్‌గా 2-3 ప్రశ్నలు వస్తాయి. డైరెక్షన్స్, స్టేట్‌మెంట్-కన్‌క్లూజన్, స్టేట్‌మెంట్-అసంప్షన్, డెసిషన్ మేకింగ్, సిలాజిజం నుంచీ ప్రశ్నలు వస్తాయి.



ప్రశ్నలో ఉన్న తర్కం (లాజిక్) ఆధారంగా నంబర్లు ఎలా మారుతున్నాయో గమనించి, సమాధానాన్ని గుర్తించాలి. గుర్తించేప్పుడు పూర్తి సమాచారాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. ఇంగ్లిష్ భాషపై పట్టు సాధిస్తే సిలాజిజం, స్టేట్‌మెంట్-కన్‌క్లూజన్స్, స్టేట్‌మెంట్-అసంప్షన్స్ ప్రశ్నలకు సమాధానాలను కచ్చితంగా గుర్తించవచ్చు. ఎక్కువ ప్రశ్నలు సాధన చేసి ఎన్ని మోడల్స్ ఉన్నాయో వాటిని నోట్స్ రూపంలో రాసుకోవాలి. పరీక్షలోపు వీలైనన్ని ఎక్కువ ప్రశ్నలు సాధన చేయాలి.

జనరల్ ఇంటెలిజెన్స్ అంశాల్లో నంబర్ పజిల్స్, సిమిలారిటీ, డిఫరెన్సెస్, మిర్రర్ ఇమేజ్, వాటర్ ఇమేజ్ అంశాల నుంచి ప్రశ్నలు వస్తాయి. అలాగే డేటా సఫిషియన్సీ, డేటా ఇంటర్‌ప్రిటేషన్ నుంచీ ప్రశ్నలుంటాయి. ఎంత ఎక్కువ సాధన చేస్తే అన్ని ప్రశ్నలకు సమాధానాలు గుర్తించవచ్చు. సులభంగా మార్కులు తెచ్చుకుని స్కోర్ పెంచుకోవడానికి అవకాశం ఉన్న సెక్షన్ ఇది.

## జనరల్ సైన్స్

పదోతరగతి స్థాయిలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ అంశాల నుంచి ప్రశ్నలు వస్తాయి. ఆబ్జెక్టివ్ విధానంలో అడగడానికి అవకాశం ఉన్న ప్రశ్నలకు సంబంధించిన మెటీరియల్ సేకరించాలి. దానికి ఎక్కువ సమయం కేటాయించి సమాచారాన్ని గుర్తుంచుకునేలా చదవడం అలవాటు చేసుకోవాలి. ఎప్పటికప్పుడు పునశ్చరణ (రివిజన్) చేస్తే చదివిన సమాచారం ఎక్కువ రోజులు గుర్తుంచుకోవచ్చు.

## జనరల్ అవేర్‌నెస్, కరెంట్ అఫైర్స్

పదోతరగతి స్థాయిలో ఉండే చరిత్ర, భౌగోళిక, ఆర్థిక, రాజనీతి శాస్త్రాలపై అవగాహన ఉండాలి. శాస్త్రీయ, సాంకేతిక అంశాలు ప్రస్తుతం దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులు గమనించాలి. రోజువారీ దినపత్రికలు చదువుతూ వాటి సమాచారాన్ని సేకరించాలి. కేంద్రప్రభుత్వ పథకాలు, ఇతర దేశాలతో కుదుర్చుకున్న సంబంధాలు, దేశాధినేతలు, కరెన్సీ, రాజధానులు, వార్తల్లోని వ్యక్తులు, ప్రదేశాల ప్రాముఖ్యం, పుస్తకాలు-రచయితలు, అవార్డులు, ఆటలకు సంబంధించిన విషయాలు తదితర అంశాలపై సన్నద్ధమవ్వాలి.

---

ఇండియన్ కోస్ట్ గార్డు పదోతరగతి విద్యార్హతతో నావిక్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలచేసింది. ఎంపికైనవారిని డొమెస్టిక్ బ్రాంచ్ కుక్, స్టివార్డ్ హోదాల్లో తీసుకుంటారు. రాత, దేహదార్ఢ్య, వైద్య పరీక్షల ద్వారా నియామకాలు చేపడతారు. పదోతరగతి పూర్తిచేసుకున్న పురుష విద్యార్థులకు ఈ ఉద్యోగం మంచి అవకాశంగా చెప్పుకోవచ్చు.

# పది పాసైతే.. కోస్ట్ గార్డ్‌లో నావిక్



నావిక్ ఉద్యోగంలో చేరినవారికి ప్రారంభంలో రూ.21700 మూలవేతనంగా చెల్లిస్తారు. అన్ని అలవెన్సులతో కలుపుకుని మొదటి నెల నుంచే రూ.35,000 వేతనం రూపంలో పొందవచ్చు.

**అర్హత:** పదోతరగతిలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత (ఎస్సీ, ఎస్టీ విద్యార్థులైతే 45 శాతం)

**వయసు:** అక్టోబరు 1, 2018 నాటికి 18 - 22 ఏళ్లలోపు ఉండాలి. అంటే అక్టోబరు 1, 1996 - సెప్టెంబరు 30, 2000 మధ్య జన్మించినవాళ్లే అర్హులు. ఎస్సీ, ఎస్టీలకు అయిదేళ్లు; ఓబీసీలకు మూడేళ్లు గరిష్ఠ వయఃపరిమితిలో సడలింపులు వర్తిస్తాయి.

**వేతనం:** రూ. 21,700 మూలవేతనంగా చెల్లిస్తారు. డీఏ, హెచ్‌ఆర్‌ఏ, ఇతర అలవెన్సులు ఉంటాయి. వీటన్నింటితో నెలకు రూ. 35,000 వరకు వేతనం రూపంలో లభిస్తుంది. క్యాంటీన్, ఎల్‌టీసీ, వైద్య సేవలు..మొదలైన సౌకర్యాలు కల్పిస్తారు. భవిష్యత్తులో వీరు ప్రధాన అధికారి హోదా వరకు చేరుకోవచ్చు.

**ఎంపిక విధానం:** రాత పరీక్ష, దేహదార్ఢ్య పరీక్ష, వైద్య పరీక్షల ద్వారా

## పరీక్ష ఇలా..

ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటుంది. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, మ్యాథ్స్, జనరల్ సైన్స్, జనరల్ ఇంగ్లిష్, జనరల్ అవేర్‌నెస్ (కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్), రీజనింగ్ (వెర్బల్ అండ్ నాన్ వెర్బల్) అంశాల నుంచి ప్రశ్నలు వస్తాయి.

## దేహదార్ఢ్య పరీక్షలు

రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు దేహదార్ఢ్య పరీక్షలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా 1.6 కి.మీ. దూరాన్ని 7 నిమిషాల్లో పూర్తిచేయాలి. స్క్వాట్ అప్స్ - 20, పుష్అప్స్ -10 తీయగలగాలి.

అభ్యర్థులు కనీసం 157 సెం.మీ. ఎత్తు ఉండాలి. ఊపిరి పీల్చక ముందు, పీల్చిన తర్వాత ఛాతి కొలతలో వ్యత్యాసం కనీసం 5 సెం.మీ. రావాలి.

దేహదార్ఢ్య పరీక్షలో అర్హత సాధించినవారికి వైద్యపరీక్షలు నిర్వహిస్తారు. ఇందులోనూ విజయవంతమైతే రాత పరీక్షలో చూపిన ప్రతిభ ప్రాతిపదికన మెరిట్ ఆధారంగా తుది నియామకాలు చేపడతారు. ఆయా జోన్లవారీగా ఎంపికైన అభ్యర్థుల వివరాలను సెప్టెంబరులో ఇండియన్ కోస్ట్ గార్డు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు.

అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఫొటోను జతచేసిన మూడు అడ్మిట్ కార్డులు, పదోతరగతి ఒరిజినల్ సర్టిఫికెట్, మార్కుల పత్రం, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలైతే కుల ధృవీకరణ సర్టిఫికెట్; డొమిసైల్ సర్టిఫికెట్, ఏదో ఒక ఐడెంటిటీ ప్రూఫ్ (ఓటర్ ఐడీ లేదా పాన్‌కార్డు లేదా ఆధార్ కార్డు లేదా కాలేజీ ఐడీ) తీసుకెళ్లాలి. వీటన్నింటికీ 3 సెట్ల ఫొటోకాపీలు తీసుకెళ్లాలి.

## ఎంపికైతే



అన్ని దశలూ విజయవంతంగా పూర్తిచేసుకుని ఎంపికైన అభ్యర్థులకు అక్టోబరు నుంచి ఐఎన్‌ఎస్ చిల్కాలో శిక్షణ మొదలవుతుంది. శిక్షణ ప్రారంభానికి ముందే మరోసారి మెడికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఇందులో అర్హత సాధించినవారికి మాత్రమే శిక్షణ ఉంటుంది. శిక్షణ అనంతరం విధుల్లోకి తీసుకుంటారు. కుక్‌గా ఎంపికైనవారు కోస్ట్ గార్డు ఉద్యోగులకు మెనూ ప్రకారం శాకాహార, మాంసాహార వంటకాలు తయారుచేయాల్సి ఉంటుంది. స్టివార్డ్‌గా విధుల్లో చేరినవాళ్లు భోజన వడ్డన, హౌస్ కీపింగ్, స్టోర్స్ నిర్వహణ తదితర సహకార పనులు చేయాల్సి ఉంటుంది.

**దరఖాస్తులు:** ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలి.

**ఆన్‌లైన్ దరఖాస్తులు:** ఫిబ్రవరి 10 నుంచి ప్రారంభమయ్యాయి.

**ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** ఫిబ్రవరి 16 సాయంత్రం 5 గంటలు.

**పరీక్ష:** ఏప్రిల్‌లో నిర్వహిస్తారు.

**తెలుగు విద్యార్థులకు పరీక్ష కేంద్రం:** చెన్నై

**వెబ్‌సైట్:** http://joinindiancoast-guard.gov.in

---

## Q&A

### బి.ఫార్మసీ పూర్తయ్యాక..?

**›››** బి.ఫార్మసీ రెండో సంవత్సరం చదువుతున్నాను. ఫార్మాలో పీజీ చేసినా మంచి జీతంతో కూడిన ఉద్యోగాలు దొరకవని విన్నాను. నిజమేనా? బి.ఫార్మసీ తరువాత బ్యాంకు, ఇతర ఉద్యోగాల పోటీపరీక్షలు రాద్దామనుకుంటున్నా. నాకు అర్హత ఉంటుందా? లేదా బి.ఫార్మసీ పూర్తయ్యాక ఏ కోర్సులు ఎంచుకుంటే మేలో సూచించండి. *- ఎస్. రమేష్,* రేపల్లె, గుంటూరు



**జ:** ఫార్మా కళాశాలలు భారీగా పెరగడంతో విద్యార్థుల సంఖ్య బాగా పెరిగింది. దీనివల్ల బి.ఫార్మసీ పూర్తిచేసిన అభ్యర్థులకు అవకాశాలు తగ్గాయన్నమాట కొంతవరకూ వాస్తవమే. కానీ ఫార్మా రంగం అభివృద్ధి, బహుళజాతి సంస్థలు మనదేశానికి రావడం ఫార్మా విద్యార్థులకు శుభపరిణామం. వీటివల్ల రిసెర్చ్ ఓరియెంటెడ్ ఉద్యోగావకాశాలు మెండుగానే ఉన్నాయి. విద్యార్థి తన డిగ్రీ లేదా పీజీ కోర్సుల్లో పరిశోధనాత్మకంగా విద్యను అభ్యసిస్తే ఉద్యోగాలను మంచి జీతంతో అందిపుచ్చుకోవచ్చు. బి.ఫార్మసీ చదివినవారు కూడా డిగ్రీ అర్హతగా ఉన్న బ్యాంకు, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఫార్మకోవిజిలెన్స్, మెడికల్ కోడింగ్ వంటి అదనపు కోర్సుల్లో శిక్షణ పొందడం ద్వారా మంచి ఉద్యోగావకాశాలను పొందవచ్చు. ఆసక్తి ఉన్నవారు మెడికల్ స్టోర్‌ను స్థాపించుకుని, వ్యాపార రంగంలోకి అడుగు పెట్టవచ్చు. కాబట్టి ఎక్కువగా మథనపడకుండా మీ కోర్సు వర్క్‌పై దృష్టిసారించండి.

### ఫోరెన్సిక్‌కు అర్హత ఉందా?

**›››** బీఎస్సీ (ఎంపీసీ) పూర్తిచేశాను. ఎంఎస్సీ ఫోరెన్సిక్ సైన్స్ చేయాలనుంది. నేను అర్హుడినేనా? అందించే కళాశాలల వివరాలను తెలపండి. *- చందన్ రెడ్డి*



**జ:** నేర పరిశోధనలో విజ్ఞాన సూత్రాలను వర్తింపజేసి, సాధారణ దృష్టిని తప్పించుకునే ఆధారాలను కనుక్కొనే శాస్త్రమే ఫోరెన్సిక్ సైన్స్. మైక్రో బయాలజీ, బయోకెమిస్ట్రీ, జంతుశాస్త్రం, రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రం, అప్లయిడ్ సైన్స్ లేదా వృక్ష శాస్త్రంలో డిగ్రీ పూర్తిచేసినవారికి ఎంఎస్సీ ఫోరెన్సిక్ సైన్స్ చదివే అర్హత ఉంటుంది. కాబట్టి ఈ కోర్సు చేయడానికి మీరు అర్హులే. పీజీ స్థాయిలో ఈ కోర్సును అమిటి యూనివర్సిటీ, గల్గోతియా యూనివర్సిటీ, డాక్టర్ హరిసింగ్ గౌర్ యూనివర్సిటీ అందిస్తున్నాయి. పరిశీలన నైపుణ్యాలు, సహజంగా పరిశోధించే స్వభావం, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ వృత్తిలో రాణిస్తారు.

### డేటాసైన్స్‌లో పరిశోధన

**›››** ఎంటెక్ (సీఎస్ఈ) పూర్తిచేశాను. డేటా సైన్స్ లేదా మెషిన్ లెర్నింగ్‌లో పీహెచ్‌డీ కోర్సు చేయాలనుంది. అందించే విశ్వవిద్యాలయాలేవి? విదేశాల్లో అందించే సంస్థలనూ తెలపండి.

*- యాసాని చంద్రశేఖర్*

**జ:** బిగ్ డేటా, సమాచార విప్లవంతో డేటా సైన్స్, డేటా అనలిటిక్స్, మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో పరిశోధన, ఉద్యోగావకాశాలకు గిరాకీ ఏర్పడింది. మనదేశంలో ప్రఖ్యాత ఐఐటీలు, ఐఐఎస్సీ బెంగళూరు, ఐఐఎంలు ఈ విభాగంలో పరిశోధనకు ప్రవేశాలు కల్పిస్తున్నాయి. విదేశాల్లో ముఖ్యంగా యూఎస్ఏలోని ఎంఐటీ, స్టాన్‌ఫర్డ్, కార్నెగీ మెలన్, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా వంటి ప్రసిద్ధ విశ్వవిద్యాలయాలు జీమ్యాట్, టోఫెల్, ఉద్యోగానుభవం ఆధారంగా చేసుకుని పీహెచ్‌డీ ప్రవేశాన్ని కల్పిస్తున్నాయి.

## లైబ్రరీ

కాంపిటీటివ్ ఎగ్జామ్స్, అకడమిక్, ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల కోసం ఇటీవల మార్కెట్‌లోకి విడుదలైన పుస్తకాల వివరాలు.

**నీట్-2018**

నీట్ -వృక్షశాస్త్రం

పేజీలు: 688, ధర: రూ. 650

ప్రచురణ: డార్క్‌చెర్రీస్ పబ్లికేషన్





**డీఎస్సీ మ్యాథ్స్**

డీఎస్సీ -స్కూల్ అసిస్టెంట్ మ్యాథమెటిక్స్ కంటెంట్ పేజీలు: 544+496, వాల్యూమ్-1 ధర: రూ. 409, వాల్యూమ్-2 ధర: రూ. 379

ప్రచురణ: పీఆర్ పబ్లికేషన్స్

**ఏపీ టెట్**

1) ఏపీటెట్ పేపర్-2 సాంఘిక శాస్త్రం (కంటెంట్, పెడగోజీ)

పేజీలు: 800, ధర: రూ. 360

2) ఏపీటెట్ పేపర్-1 పరిసరాల విజ్ఞానం

పేజీలు: 610, ధర: రూ. 270

ప్రచురణ: వి.జి.యస్. కాంపిటీషన్స్



---

## నోటీస్ బోర్డు

### ప్రభుత్వ ఉద్యోగాలు

**నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ విండ్ ఎనర్జీ, చెన్నై**

**పోస్టులు:** ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్-02, జూనియర్ ఇంజినీర్-01.

**అర్హత:** ఏదైనా డిగ్రీ, మెకానికల్/ ఎలక్ట్రికల్/ సివిల్ ఇంజినీరింగ్‌లో మూడేళ్ల డిప్లొమా.

**వయసు:** 28 ఏళ్లకు మించకూడదు.

**ఎంపిక:** స్క్రీనింగ్ టెస్ట్, ఆప్టిట్యూడ్ టెస్ట్ ద్వారా.

**దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్

**దరఖాస్తు ఫీజు:** రూ.250 **చివరితేది:** 10.03.2018

**వెబ్‌సైట్:** http://niwe.res.in/

**అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్**

హైదరాబాద్ రామాంతపూర్‌లోని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎలక్ట్రానిక్స్ అండ్ ప్రాసెస్ ఇన్‌స్ట్రుమెంటేషన్ (ఏటీఐఈపీఐ) కాంట్రాక్టు ప్రాతిపదికన కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**పోస్టు:** కన్సల్టెంట్ **ఖాళీలు:** 07 **అర్హత:** బీఈ/ బీటెక్ ఉత్తీర్ణతతోపాటు అనుభవం. **వయసు:** 30 సంవత్సరాలకు మించకూడదు. **ఎంపిక:** రాతపరీక్ష, వైవా ద్వారా. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ **చివరితేది:** 26.02.2018 **వెబ్‌సైట్:** http://atiepihyderabad.gov.in/

**కేంద్రీయ విద్యాలయం**

కేంద్రీయ విద్యాలయ నెం.1, గోల్కొండ, హైదరాబాద్ కాంట్రాక్టు టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **పోస్టులు:** పీజీటీ, టీజీటీ, పీఆర్‌టీ, కోచ్ **ఖాళీలు, అర్హత, వయసు, ఎంపిక:** నిబంధనల ప్రకారం. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ **చివరితేది:** 17.02.2018 www.kv1golconda.edu.in/

### ప్రవేశాలు

**ఐఐఎం, రాంచీ**

**కోర్సు:** పీజీ డిప్లొమా ఇన్ హెచ్‌ఆర్‌ఎం. **అర్హత:** ఏదైనా డిగ్రీ. **ఎంపిక విధానం:** అకడమిక్ ప్రతిభ/ పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్. **దరఖాస్తు ఫీజు:** రూ.1800. **చివరితేది:** 07.03.2018 **వెబ్‌సైట్:** www.iimranchi.ac.in/

**ఐఐఎం, రాయ్‌పూర్**

**కోర్సులు:** 1) ఫుల్ టైమ్ డాక్టోరల్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ 2) ఎగ్జిక్యూటివ్ ఫెలో ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ **అర్హత:** పీజీ లేదా సీఏ, ఐసీడబ్ల్యూఏ లాంటి ప్రొఫెషనల్ విద్యార్హతలు లేదా ఇంటిగ్రేటెడ్ పీజీ లేదా బీఈ/ బీటెక్.

**వయఃపరిమితి:** 50 ఏళ్లకు మించకూడదు. **ఎంపిక:** క్యాట్, గేట్, జీఆర్ఈ, యూజీసీ/ సీఎస్ఐఆర్ - నెట్ స్కోరు/ ఇంటర్వ్యూ ఆధారంగా. **ఇంటర్వ్యూ తేదీలు:** 2018 ఏప్రిల్ 2, 3. **దరఖాస్తు:** ఆఫ్‌లైన్. **చివరితేది:** 28.02.2018 **వెబ్‌సైట్:** http://iimraipur.ac.in

**మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ**

**కోర్సులు:** 1) పీహెచ్‌డీ 2) పీజీ 3) యూజీ 4) డిప్లొమా/ సర్టిఫికెట్.

**ప్రాంగణాలు:** హైదరాబాద్ ప్రధాన ప్రాంగణంతోపాటు ఇతర శాటిలైట్ ప్రాంగణాలు, టీచర్ ఎడ్యుకేషన్ కాలేజీలు, పాలిటెక్నిక్‌లు.

**అర్హత, వయసు:** ఆయా కోర్సులకు అనుగుణంగా ప్రకటనలో తెలిపిన విధంగా.

**ఎంపిక:** పీహెచ్‌డీ, ఎంటెక్, బీఈడీ, ఎంఈడీ లాంటి కోర్సులకు ప్రవేశ పరీక్ష ద్వారా, మిగిలినవాటికి అకడమిక్ ప్రతిభ ఆధారంగా.

**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్. **దరఖాస్తు ప్రారంభం:** 18.02.2018

**చివరితేది:** ప్రవేశ పరీక్ష ఉన్న కోర్సులకు 26.03.2018, మిగిలినవాటికి 09.07.2018

**వెబ్‌సైట్:** http://www.manuu.ac.in/

**పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం www.eenadupratibha.net చూడవచ్చు.**